

రాజధాని నిర్మాణానికి రూ.10 లక్షల చెక్కును అందిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 05 నవంబర్ 2024


## రాష్ట్ర స్థాయి రన్నింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన గౌతమ్ స్కూల్ విద్యార్థి

గాలివీడు, నవంబర్ 1(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అభిషేక్ అండర్-17 విభాగంలో 4/100 రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల యాజమాన్యం సైజుథామస్, శింటో ఇమ్మానేయుల్‌లు తెలిపారు. శ్రీకాకుళంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మెడల్ సాధించడం పట్ల అభిషేక్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉఆపధ్యాయున్ని విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో మా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం

రాయచోటి, నవంబరు 4, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలని అర్జీదారుల సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్వో కె.మధుసూదన్‌రావు, ఎస్డీసీ రామసుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి ఏకైక మార్గం ఈ వేదిక. ఈ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. దరఖాస్తుదారులతో మాట్లాడాలి, క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. ఇందుకు నిర్దిష్ట కాల పరమితి దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఒక వేళ కోర్టు పరిదిలో ఉంటే అందుకు తగిన చర్యలు తీసుకోవడం చేయాలి. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీ ఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో 3 రోజుల్లోపు పరిష్కరించాల్సినవి ఇంకను 47 దరఖాస్తులు ఉన్నాయని ఇందుకు గల కారణాలను ఆయా మండల తహసీల్దార్లను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. అనంతరం అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.

### ప్రజల నుంచి అందిచన విజ్ఞప్తులలో కొన్ని

చిన్నమండెం మండలం టి.చాకిబండ గ్రామం అంపాబత్తిన పల్లెకు చెందిన కె.శేఖర్‌రెడ్డి తనకు పీఎం కిసాన్ రైతు భరోసా లబ్ధి రావడం లేదని విచారించి వాటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ



సమర్పించారు. రాయచోటికి చెందిన రుక్సానా ప్రభుత్వం ద్వారా తనకు మంజూరైన ఇంటి నిర్మాణానికి సిమెంటు కడ్డీలు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అభిమానంతో కాదు..

# పదవులు కాపాడుకునేందుకే

- టీడీపీలోకి పలు కుటుంబాలు చేరిక
- అదేతోవలో మరికొన్ని పంచాయతీల సర్పంచ్‌లు
- చెక్‌పవర్‌ను కాపాడుకునేందుకే నంటున్న నాయకులు

రాయచోటి, నవంబరు 4, ప్రభాతవార్త:



రాజంపేట నియోజకవర్గం టీడీపీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వంగిమళ్ల, దిగువరాచపల్లి గ్రామ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు పలువురు కార్యకర్తలు రెండు రోజుల క్రితం చేరిన విషయం తెలిసిందే. కానీ ఇటీవల వీరబల్లి మండలంలో సర్పంచులు సుమారు 60లక్షల రూపాయల వరకు నిధులు స్వాహా చేశారని ఇందులో ఎక్కువగా సుమారు రూ.40లక్షలు ఒక వంగిమళ్ల గ్రామంలోని ఎక్కువ నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలతో పాటు కొన్ని గ్రామాల్లో కొందరు జిల్లా అధికారులు నిధులు ఖర్చు దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. ఇందులో ఎక్కువగా వంగిమళ్ల, దిగువరాచపల్లి, సానిపాయ, సంగమొలలపల్లి, గడికోట, గుర్రప్పగారిపల్లి, వీరబల్లి తదితర గ్రామాల్లో కూడా సర్పంచులు అవినీతికి పాల్పడడంతో సర్పంచుల చెక్‌పవర్ ఎక్కడ రద్దు అవుతుందో అన్న ముందు జాగ్రత్తగా వైసీపీ సర్పంచులు పార్టీలో నఉంచి టీడీపీలోకి చేరడం జరుగుతోందని పలువురు వైసీపీ నా యకులు, కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. వంగిమళ్ల సర్పంచ్ సరస్వతమ్మను అదే విధంగా పక్క గ్రామమైన ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్లను కాపాడుకునేందుకే పార్టీలోకి మారి స్కెచ్ ఏర్పాటు చేసినట్లు వైసీపీ నాయకులు పేర్కొన్నారు. అంతేకాకుండా వీరబల్లి మండలంలోని పలు పంచాయతీల్లో ఆ గ్రామ సర్పంచులు అవినీతి అక్రమాలు ఎక్కువగా చేశారని మిగతా వారు కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. వీరంతా టీడీపీపై అభిమానం ఉన్నట్లయితే ఎన్నికల సమయంలో రాజంపేట నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బాలసుబ్రమణ్యంకు చేసేవారని కాకపోతే ఎన్నికలు ముగిశాక టీడీపీ ప్రభుత్వం రావడంతో సర్పంచ్ పదవులకు ఎక్కడ కాలం చెల్లుతుందో అన్న నేపథ్యంలో ఈ తంతు వ్యవహరిస్తున్నారన్న వినికిడి భారీగా వినిపిస్తోంది. ఏది ఏమైనా ఇంకా ఎంత మంది సర్పంచులు వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్తారో వేచి చూడాల్సిందే.

# కీర్తి ప్రతిష్టలు తెచ్చేవే క్రీడలు

- కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి



పులివెందుల, నవంబరు 4, ప్రభాతవార్త :

క్రీడల ద్వారా ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు ప్రతి క్రీడాకారుడు పొందుతాడని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో కడప స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాఫ్ట్ టెన్నిస్ రాష్ట్రస్థాయి క్రీడలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విజేతలకు బహుమతుల ప్రదానం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రతి మనిషి జీవితంలో అంతర్భాగమని, మనిషి పుట్టుకతోనే క్రీడలు ప్రారంభిస్తాడన్నారు. ప్రతి మనిషికి మానసిక దృఢత్వం కలగడానికి క్రీడలు ఎంతో అవసరం అన్నారు. క్రీడలు అనేవి ప్రతి ఒక్క క్రీడాకారునికి ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతాయన్నారు. గత్రప్రభుత్వం క్రీడలపై చిన్నచూపు చూసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేశామన్నారు. ఈ ఏడాది నుంచి క్రీడాకారులకు ఉచితంగా దుస్తులు, ప్రయాణ ఛార్జిలు అందజేస్తున్నామన్నారు. క్రీడా చరిత్రలో ఇది ఒక గొప్ప మైలురాయి అని, క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి క్రీడాకారులందరికీ మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాల్లో అన్ని క్రీడలతో పాటు సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి కూడా కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చేతుల మీదుగా విజేతలైన జట్లకు బహుమతులు అందించారు. అనంతరం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టరు దేవిరెడ్డి కొండారెడ్డి, విద్యాధరి పాఠశాల కరస్పాండెంట్ భాన్ప్రకాష్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అరుణకుమారి, జిల్లా సాఫ్ట్ టెన్నిస్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ ప్రవీణ్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు బృందం, ఫిజికల్ డైరెక్టరు పి.గణేష్‌బాబు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

– రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ విజేత కడప జిల్లా : పులివెందుల ధాన్‌చంద్ మైదానంలో కడప జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ క్రీడా పోటీలు రసవత్తరంగా నువ్వా.. నేనా.. అన్నట్లు సాగాయి. క్రీడాకారులందరూ వారిలో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించి సందర్శకులకు కనువిందు చేశారు. ఈ పోటీల్లో వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను రాష్ట్రజట్టుకు ఎంపిక చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు, రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను ఎమ్మెల్సీ, ఫెడరేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం, పలువురు అభినందించారు.

### విద్యార్థుల అపార్ యూనిక్ ఐడీ కోసం

# ప్రత్యేకంగా ఆధార్ సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, నవంబరు 4, ప్రభాతవార్త:

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అన్నమయ్య జిల్లా ఒక యజ్ఞంలా అపార్ యూనిక్ ఐడీ క్రియేట్ చేయడానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందిని పీజీఆర్ఎస్ హాలు నుంచ ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు మున్సిపల్ కమిషనర్లు మండల స్పెషల్ అధికారులతో జూమ్ వీసీ ద్వారా అపార్ యూనిక్ ఐడీ ప్రగతిపై సమీక్షించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎంత శాతం మేర పిల్లలకు అపార్ యూనిక్ ఐడీ జారీ చేశారు, యూనిక్ ఐడీ జారీలో ఏర్పడిన సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై సమీక్షించారు. ప్రతి నరగామం ప్రతి స్కూలులో ఎంత మంది పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నాయి, ఎంత మందికి లేట్ బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంది అన్న సమాచారంతో స్పష్టంగా జాబితాను రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు అపార్ యూనిక్ ఐడీని తప్పనిసరిగా రూపించాలన్నారు. ఆధార్‌లో తప్పొప్పులు సరిచేయాలంటే పుట్టిన తేదీ సర్టిఫికెట్ ఎంతో ముఖ్యమన్నారు. బర్త్ సర్టిఫికెట్ లేని విద్యార్థులకు వీఆర్వోలు తహసీల్దారు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# హర హర మహాదేవ శంభోశంకర

### రాజంపేటలో ఉజ్జయిని మహంకాళేశ్వరుడిగా దర్శణం

### అత్తిరాలలో ఘనంగా గంగాహారతి, గిరి ప్రదక్షిణ

రాజంపేట అర్బన్, నవంబర్ 04, ప్రభాతవార్త:



కార్తీకమాసంలో మొదటి సోమవారం కావడంతో భక్తులు శైవక్షేత్రాలకు పోటెత్తారు. రాజంపేట పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామిని ఉజ్జయిని మహంకాళేశ్వరుడుగా అలంకరించారు. స్వామి దర్శణం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. మహిళలు కార్తీక దీపాలు వెలగించారు. భక్తి శ్రద్ధలతో ఆది దంపతులను పూజించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలో మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని గిరి ప్రదర్శణతో వందలాది మంది తరలివచ్చారు. గంగా హారతికి భక్తులు పోటెత్తారు. ఊటుకూరులో వైభవంగా కార్తీక మాస వేడుకలు నిర్వహించారు. చెయ్యేరు నది ఒడ్డున వెలసిన పురాతన అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చెయ్యేరు నదిలో కార్తీక స్నానాలు ఆచరించి కామాక్షిదేవి సమేత అగస్త్యేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

# మద్యం షాపుల షరతులకు గడువు పెంపు

### పూర్తి స్తాయిలో అందని లైసెన్సుల పత్రాలు

### రూ.99ల మద్యం గంటే అమ్మకం

### తగ్గిన ధరలు - యధా తదంగా విక్రయాలు

రాజంపేట,నవంబర్04 ,ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల పట్ల విధించిన షరతుల గడువు రెన్యూవల్ చేసినట్లు ఎక్సైజ్ జిల్లా శాఖ గడువు పెంచడంతో మద్యం దుఖాణాదారులకు కొంచం ఊరట లభించినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 01 నుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టిన షరతుల ప్రకారం దుఖాణాల ఏర్పాటు మద్యం ధరల విక్రయాలు సవరించాల్సి ఉంది. అయితే దుఖాణాలు దక్కించుకున్న యజమానులకు లైసెన్స్ పత్రాలు అందజేయడం సకాలంలో పూర్తి కాకపోవడంతో ఈ నెల 01 నుంచి వర్తించాల్సిన షరతులను నవంబర్ 07వరకు గడువిచ్చింది. దీంతో మద్యం వ్యాపారులు మద్యం ధరల విక్రయాలను రేట్లు తగ్గించకుండా యధాతదంగానే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు ప్రభుత్వం పేదల కోసం తగ్గించిన రూ.99ల మద్యం బాటిల్లను రోజులో ఒక గంట మాత్రమే విక్రయించి ఆ తరువాత స్టాకు అయిపోయిందని అధిక రేట్లున్న మద్యాన్ని విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై సోమవారం ఎక్సైజ్ శాఖ అన్నమయ్య జిల్లా సూపరిడెంట్ మధుసూధన్‌ను వివరణ కోరగా లైసెన్సులు అందజేయడంలో బాగా అలస్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలస్యం కావడంతో వారం రోజులు గడువు పెంచి ఈ నెల 7వ తేదీ వరకు సమయం ఇవ్వడం జరిగిందాన్నారు. ఈ నెల 7వ తేదీ లోపు పూర్తి స్థాయిలో లైసెన్స్ పత్రాలు అందజేసి షరతులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన మద్యం దుఖాణాలను చట్ట ప్రకారం షరతుల మేరకు ఏర్పాటు చేయించి తగు చర్యలు తీసకుంటామన్నారు. రూ.99ల మద్యం బాటిళ్లను గంటకు మించి విక్రయించలేదన్న దానికి ఇప్పటి వరకు స్టాకు పూర్తిగా రాలేదని గతంలో ప్రభుత్వం విక్రయిస్తున్న స్టాకునే ప్రస్తుతం విక్రయిస్తున్నారని మరో నాలుగైదు రోజుల్లో అన్నీ సర్దుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అక్రమ కట్టడాలతో కుంచించుకుపోతున్న అంబేద్కర్ కూడలి

- రహదారిపైకి విస్తరిస్తున్న కట్టడాలు - గతంలో పలుమార్లు ప్రమాదాలు
- అధికారులపై గుప్పుమంటున్న విమర్శలు

చిట్వేలి, నవంబరు 4, ప్రభాతవార్త:

3 ప్రధాన రహదారులను కలిపే అంబేద్కర్ సర్కిల్ రోజు రోజుకు అక్రమ కట్టడాలతో కుంచించుకుపోతోంది. వాహన ప్రమాదాలకు అడ్డాగా మారింది. యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ శాఖలు మిన్నకుంటున్నాయి. విశాలంగా వంకలను తలపించే ఎల్లమరాజు చెరువు పంట కాలువల ఆచూకీ కనబడడం లేదన్న విమర్శలు వినబడుతున్నాయి. పంట కాలువలను పూడ్చి వాటిపై దర్జాగా ఇంటి, వ్యాపార నిర్మాణాలు చేపడుతున్నారు. 3 రహదారులు కలిపే కూడలి కావడం, పైగా రద్దీగా ఉండడం ఇక్కడ పలు ప్రమాదాలకు దారి తీస్తోంది. చిట్వేలి నుంచి నెల్లూరుకు, కోడూరుకు వెళ్లే వాహనాలు, అటు నుంచి తిరిగే చిట్వేలికి వచ్చే వాహనాలు ఎటువైపునకు వెళ్తున్నాయో దగ్గరికి వచ్చే వరకు తెలియని పరిస్థితి ఇక్కడ ఉంది. కొత్త వారికైతే ఇది నిజంగా పెద్ద పరీక్ష. ఇదే పలు ప్రమాదాలకు దారి తీసి అమాయకుల ప్రాణాలను హరిస్తూంది. ఇన్ని ఇబ్బందులు ఇక్కడ ఉన్న సర్కిల్లో ఉన్న రోడ్డును విస్తరించాల్సిన అధికారులు నిశ్వబ్ధ స్థితిలో ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు మీదకు అక్రమ కట్టడాలు ఆపై వ్యాపార సముదాయాలు ముందు భారీ వాహనాలు నిలబడడం నిత్యం గోచరిస్తూ ఉంది. గతంలో రాజుకుంట గ్రామ వాసి, ఇటీవల కట్టావారిపల్లికి చెందిన ఇద్దరు యువకులు సర్కిల్ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అధికారులు స్పందించి వేగ నిరోధకాలు ఏర్పాటు చేయడం, రోడ్డును రెండుగా విభజిస్తూ గోడ లాంటి నిర్మాణం చేపట్టడం, ప్రమాదం ఉందని హెచ్చరిక బోర్డులు పెద్దఎత్తున ఏర్పాటు చేయడం వంటి చర్యలను సత్వరమే చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. పలు ప్రమాదాలకు కారణమైన రోడ్డు మీదకు విస్తరించి ఉన్న నిర్మాణాలను తొలగించే ఏర్పాట్లను సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో చేపట్టాలని సూచిస్తున్నారు.




### అపార్ గుర్తింపు కార్డు నమోదుకూ...

# తప్పని అవస్థలు

- అపార్ విద్యార్థులకు ఎన్ని ప్రయోజనాలో....
- అపార్ గుర్తింపు కార్డు నమోదు గడువు పెంచాలి

లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 04, ప్రభాతవార్త:




కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేజీ నుండి పీజీ వరకు విద్యార్థినీ, విద్యార్థులకు జారీ చేస్తున్న అపార్ గుర్తింపు కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నా నమోదు చేసుకోవడానికి అవస్థలు తప్పడం లేదు. ఆధార్ కార్డు మాదిరిగా ఉండే అపార్ గుర్తింపు కార్డు నెంబర్ విద్యార్థి చరిత్ర మొత్తం క్షణాల్లో కంప్యూటర్లలో ప్రత్యక్షమవుతుంది. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థులకు ఈ కార్డులు జారీ చేసే ప్రక్రియ చేపట్టారు. ఒక దేశం ఒక విద్యార్థి గుర్తింపు కార్డుగా అపార్‌ను పిలుస్తారు. అపార్ అంటే ఆటోమెటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ ఆధార్ అను సంధానం చేసిన ఈ ప్రత్యేక గుర్తింపు కార్డు సంఖ్యను నమోదు చేస్తే చాలు విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కులు సర్టిఫికెట్లు తదితర వివరాలన్నీ క్షణాల్లో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. విద్యార్థులకు అందించే ప్రయోజనాలు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు పంపిణీ, అసాంఘీక సంక్షేమ హాస్టల్‌లో సీట్లు కేటాయింపు, ఉపకార వేతనాలు, బస్సు పాసులు తదితర సంక్షేమ పథకాలన్నీ ఈ గుర్తింపు కార్డు ద్వారానే ఇవ్వనున్నారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న అపార్ కార్డు నమోదులోనూ విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. విద్యార్థి పాఠశాలలో చేరిన సమయంలో నమోదు చేసిన అడ్మిషన్ రిజిస్టర్‌లోని వివరాలతో ఆధార్ కార్డు వివరాలు సరిపోవాల్సి ఉంది. పుట్టిన తేది, జెండర్ తదితర వివరాలు తేడా ఉండడంతో అపార్ నమోదుకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు పాట్లు తప్పడం లేదు. అయితే పాఠశాల రికార్డుల ప్రకారం హెడ్‌మాస్టర్ ఇచ్చే స్టడీ సర్టిఫికెట్లతో పుట్టిన తేదీ పేర్లు ఆధార్ కార్డులో మార్చుకొనే అవకాశం లేకపోవడంతో వారికి ఇక్కట్లు తప్పడం లేదు. కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేరేటప్పుడు సరైన పేరు, పుట్టిన తేదీలు చెప్పడంలో పొరపాట్లు చేయడం, అలాగే పాఠశాలలోనూ ఉపాధ్యాయులు ఖచ్చితమైన పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు ప్రకారం అడ్మిషన్ రిజిస్టర్‌లో నమోదు చేయడంలో పొరపాట్లు చేయడం, అపార్ కార్డు నమోదులో సమస్యలు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులకు ఇది పెద్ద సమస్యగా ఏర్పడింది. పాఠశాలలో అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారమే తాము అపార్ నమోదు చేస్తామని ఆధార్‌లోనే మార్చుకోవాలంటూ ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ఆధార్ కార్డు మార్చుకోవడానికి మున్సిపాలిటీలు, కార్పొరేషన్ వద్దకు వెళ్తే ఒక అక్షరం లేదా అంకె కూడా మార్చము అంటూ అక్కడ అధికారులు నిరాకరిస్తుండడంతో తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారి ఆధార్ సెంటర్ల చుట్టూ ప్రదక్షనలు చేస్తున్నా పరిష్కారం కనుచూపుమేరలో వారికి కనపడడం లేదు. అపార్ నమోదు కూడా అయిపోతుందని ఉపాధ్యాయులు హెచ్చరిస్తుండడంతో పిల్లల తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. వీరు గోడు ఆలకించే వారే కరువైయ్యారు. ఇకనైనా అపార్ విద్యార్థులకు కలిగే ఎన్నో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆధార్ కార్డులో పేర్లు, పుట్టిన తేదీలు సరి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# బద్వేలులో కన్నుల పండువగా కార్తీకమాస పూజలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు :దీపాలతో వెలిగిపోతున్న శివాలయాలు

బద్వేలు, నవంబర్ 4 ప్రభాతవార్త :



కార్తీకమాసం పురస్కరించుకుని మొదటి సోమవారం తెల్లవారు జామునుంచే పట్టణంలోని రూపరాంపేట శివాలయం, పోరుమామిళ్ల రోడ్డు నాగుల చెరువు కట్ట ఆవరణలోని శివాలయం, అలాగే సాయిబాబా ఆలయం వద్ద ఉన్న మృత్యుంజయ ఆలయంతో పాటు పలు శివాలయాలలో మహిళలందరూ తెల్లవారుజాము నుంచే చన్నీటి స్నానాలు ఆచరించి భక్తి, శ్రద్దలతో శివునికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం, పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకార్యలు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టడంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా పలు శివాలయాలలో ముందస్తుగానే చలువ పందిళ్లు, విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరణ చేపట్టడం పలువురిని ఆకట్టుకుంది. శివ పార్వతులను దర్శించుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షులు: కార్తీకమాసం పురస్కరించుకుని రూపరాంపేట శివాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి కుటుంబ సభ్యులు తెల్లవారుజామునే మహాశివునికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. వారికి ఈవో మరియు ట్రస్ట్‌బోర్డు సభ్యులు ప్రసాదాలు అందించారు. అలాగే శివాలయంలో వెంగళరెడ్డి ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త పాటూరి శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు, కొం డయ్య, సాంబయ్య, శ్రీధర్‌నాయుడు, గంగిరెడ్డి, ఓబుళరెడ్డి, వేణుగోపాలరెడ్డి, పి.విసుబ్బారెడ్డి, లక్ష్మినా రాయణ, తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు 20వేల రూపాయల సాగు సాయాన్ని అందించాలి



మైదుకూరు, నవంబర్ 04, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపులో భాగంగా రైతాంగ సమస్యల పైన మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ సచివాలయ వి.గిరిజా రాణి, వినతి పత్రములు అందజేయడం జరిగింది. ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే 20 వేల రూపాయలు సంవత్సరానికి సాగు సాయం కింద ఇస్తామని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలకు పైగా అవుతున్న ఇంతవరకు సాగు సాయం మాట మాట్లాడడం లేదని ఈ రబీ సీజన్లోనైనా రైతులకు 20 వేల రూపాయల సాగు సాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పెద్ద పుల్లయ్య రామ్మూర్తి రైతు సంఘం నాయకులు, రైతులు ఇతర ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసులు రామ్మెహన్, లక్ష్మయ్య రాయుడు, రఘు, బాలాజీ, ఉదయ్ కరిణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ కార్యక్రమం



మైదుకూరు, నవంబర్ 04, ప్రభాతవార్త: మైదుకూరు పట్టణంలోని ఎంపీడీవో గారి కార్యాలయంలో నవంబర్ 4వ తేదీన అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఎంపీడీవో కె.వి శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు మధ్య వయసుగల వారిని నైపుణ్య గణన నిర్వహించి తద్వారా నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని తెలిపినారు. ఈ సర్వే ద్వారా పరిశ్రమలకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందించవచ్చునని తెలిపినారు ఈవో పి ఆర్ ఆర్డి ఎం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎటువంటి నైపుణ్యాలు అందించాలనేది తెలుసుకొని తద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలను కల్పించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రెడ్డయ్య రెడ్డి, రాజు కాంత్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ శివకృష్ణ పాల్గొన్నారు.

## మండలంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



సిద్దవటం, నవంబరు 4, ప్రభాతవార్త: రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు సిద్దవటం మండలం టక్కోలి గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో సోమవారం మధ్యాహ్నం తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం టీడీపీ రాజంపేట పార్లమెంటు కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా అనేక మంది కార్యకర్తలు మరియు ప్రజలు ఉత్సాహంగా యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ తెదేపా జాతీయ అధ్యక్షుడు సీఎం నారా చంద్రబాబునాయుడు మరియు యువ నేత మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనలతో కార్యకర్తలకు వెన్ను దన్నుగా నిలబడాలనే ఉద్దేశంతో సభ్యత్వ నమోదు చేసిన ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా కింద మరణించిన కార్యకర్తలకు రూ.5లక్షలు ఇన్సూరెన్స్ మరియు మట్టి ఖర్చుల కింద మరణించిన కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10వేలు అందజేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి, వార్డుమెంబర్ సురేఖ, శ్రీను, శంకర్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అదాలత్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోండి

చిట్వేలి, నవంబరు 4, ప్రభాతవార్త:



ప్రత్యేక విద్యుత్తు అదాలత్ ద్వారా మండల ప్రజలు తమ విద్యుత్తు సమస్యలను పరిష్కరించుకోవాలని విద్యుత్తు ఏఈ చలపతి తెలిపారు. సోమవారం తను మాట్లాడుతూ 6వ తేదీ రైల్వేకోడూరు రాఘవరాజుపురం సబ్ స్టేషన్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. చైర్పర్సన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమంలో గృహ, వ్యవసాయ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే తెలిపి అక్కడే పరిష్కారం పొందవచ్చని ఏఈ చలపతి అన్నారు.

## పందుల పెంపకానికై స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవోకు వినతి

బద్వేలు, నవంబర్ 4 (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని పందుల పంపకమే వృత్తిగా జీవిస్తున్న ఎరుకల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 సెంట్ల స్థలంచొప్పున కేటాయించాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో చంద్రమోహన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు 90 ఎరుకల కుటుంబాలు జీవిస్తున్నారని, వారి ప్రధాన వృత్తి పందుల పెంపకమేనన్నారు. అయితే దాదాపు 600కు పైగా పందులను పెంచుతూ వాటి ద్వారా వచ్చే ఆదాయంతో జీవనాన్ని సాగిస్తున్నారని, వాటిని పెంచేందుకు అనువైన స్థలం లేకపోవడంతో అవి ద్విచక్రవాహనదారుల అడ్డుపడి వారి ప్రమాదాలకు కారణమవుతుండగా, మరికొన్ని పందులు పెద్దపెద్ద వాహనాల క్రింద పడిచనిపోతున్నాయన్నారు. కావున దీనిపై స్పందించి మడకల వారిపల్లె గ్రామ పొలం సర్వేనెంబరు 812రులో గల 94 ఎకరాలలో పందుల పెంపకం దారులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జకరయ్య, కార్యవర్గ సభ్యులు రామరాజు, చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాబు, నాయకులు విజయరావు, జయపాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ప్రిన్సిపల్గా ప్రొఫెసర్ కె.శేషమహేశ్వరమ్మ

పులివెందుల రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త ః



పులివెందుల జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్గా ప్రొఫెసర్ కె.శేష మహేశ్వరమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ వైస్ ప్రిన్సిపల్గా ఉన్న సుబ్బారెడ్డి అనంతపురం జేఎన్టీయూకు ఓటీపీఆర్ఐ డైరెక్టరుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతనంగా వైస్ ప్రిన్సిపల్గా బాధ్యతలు చేపట్టిన శేష మహేశ్వరమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

## అపార్ ఆథార్ నమోదు ప్రత్యేక సమావేశాలు

లక్కిరెడ్డిపల్లె, నవంబర్ 04, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ ఆధార్ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు అందజేయాలని రెవెన్యూ అంగన్వాడి, ఆధార్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి అపార్ ఆధార్ పుట్టిన తేది ఖచ్చితంగా ఉండేటట్లు చూడాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారంలోపు అపార్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా పుట్టిన తేది, కుల ధృవీకరణ పత్రాలు త్వరితగతిన విద్యార్థులకు అందజేయాలన్నారు. ఆయా పాఠశాల గ్రామాలలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులు అపార్ ఆధార్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంగన్వాడి సెంటర్లో నమోదు అయిన పుట్టిన తేదీలు సమగ్రంగా నమోదు చేయాలన్నారు. అనంతరం మండల టిడిపి నాయకుడు యనమల మదన్మోహన్, అధికారుల సమావేశంలో గ్రామాల్లో తాగునీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెడిపోయిన బోర్లను మరమ్మతులు చేసి తాగునీరు సమస్య తీర్చాలని తహశీల్దార్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రెడ్డెయ్య, ఎంఇఓ చక్రేనాయక్, అంగన్వాడి సూపర్వైజర్లు దాద్బీ, తులశమ్మ, ఆర్డబ్ల్యూఎస్ అధికారి కిషోర్, దళితవేధిక అధ్యక్షుడు ఓబులేసు, శ్రీనివాసులు, ఈఓపిఆర్డి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలయాలు, మసీదులు, చర్చీల విద్యుత్ మీటర్ల మార్పుకు వినతి



పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః పట్టణ పరిధిలోని మతపరమైన వాటికి విద్యుత్ మీటర్లుమార్పు చేయాలని సర్పంచి డాక్టర్ హబీబ్బాషా ట్రాన్సుకో ఈఈని విన్నవించినట్లు తెలిపారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని మతపరమైన దేవాలయాలు, మసీదులు, మదరసాలు, దర్గాలు, చర్చిలకు ప్రస్తుతం ఉన్న విద్యుత్ కేటగిరీలను తొలగించి వాటిని కేటగిరి మీటర్లతో ఎక్కువ విద్యుత్ చార్జీలు వస్తున్నాయన్నారు. దీంతో ప్రస్తుత కేటగిరీలను తొలగించి వాటిని కేటగిరి-4 కింద చేర్చి విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఈఈని కోరామని చెప్పారు. ఈసమావేశంలో ఎంపీటీసీ జైపాల్రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనాథరెడ్డి, పరమేష్, సాంబశివారెడ్డి, రమణ, విక్టరీ వెంకటరమనారెడ్డి, ఆబిద్ పాల్గొన్నారు.

## యువతకు జీవనోపాధి నైపుణ్యాలపై సర్వే




పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః యువతకు జీవనోపాధి కల్పించడానికే వారి నైపుణ్యాలపై సర్వే నిర్వహించడం జరుగుతుందని తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తమ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. ఈసంద్భంగా తహశీల్దారు మాట్లాడుతూ స్కిల్ సెన్సస్ ఏపీ సర్వే పేరిట మండలంలోని వీఆర్వోలు డోర్ టు డోర్ తిరిగి కుటుంబ సభ్యులలో ఉన్న నైపుణ్యాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. సర్వేని ఏవిధంగా చేట్టాలి వివరాలను ఏవిధంగా సేకరించాలన్న అంశాలపై సూచించారు. సర్వేలో కుటుంబీకుల నుంచి ఏఏ వివరాలు సేకరించాలి, ఆకుటుంబంలో ముఖ్యంగా నిరుద్యోగి ఉంటే వారి వివరాలను సమగ్రంగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సర్టిఫికేట్ కోసం వచ్చే విద్యార్థులు, భూసమస్యల మీద వచ్చే అర్జీదారులను తిప్పుకోకుండా త్వరగా అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః నైపుణ్య గణన 2024పై ఇంటింటి సర్వే పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీఓ శివశంకర్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఏపీ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 15-59 సంవత్సరాలు గల వారి నుంచి సమగ్ర డేటా సేకరించాలన్నారు. సిబ్బంది సేకరించిన డేటా సంబంధిత యాప్లో నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ లతీఫ్ఖాన్ మండల కోఆర్డినేటర్ హరీష్, ట్రైనీకోర్డినేటర్లు వినోధ్కుమార్, స్వాతిప్రకాష్, పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం రైతులకు ఇవ్వాలి



యర్రగుంట్ల, నవంబర్ 04, ప్రభాతవార్త: సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల నగర పంచాయతీలోని మూడు, నాలుగు, ఐదు, ఆరు సచివాలయాలనందు సచివాలయ సెక్రటరీలకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సంధబ్బంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం 20వేల రూపాయలు తక్షణం రైతు ఖాతాలో జమ చేయాలని ఎందుకంటే ఖరీఫ్లో అరకొరవర్షాలకు పంటలు ఎండిపోయి దున్ని వేయడం జరిగింది. రబీలోనైనా పైరు పెట్టుకునేందుకు అవసరమైన పెట్టుబడి రైతాంగానికి అందించడం ద్వారా వారు పైరు సాగు చేసుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే రైతాంగానికి పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పండిన పంటలు ఉద్యానవన పంటలు ధర వచ్చేంతవరకు నిలువ ఉంచుకునేందుకు అవసరమైన శీతల గిడ్డంగులను ఏర్పాటుచేయడం ద్వారా ధరలు హెచ్చు తగ్గులకు లోనైనప్పుడు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందని ఆ దిశగా శీతల గిడ్డంగులను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలో కరువు మండలాలుగా ఒక్క మండలాన్ని కూడ ప్రకటించకపోవడాన్ని విమర్శించారు. ఎందుకంటే వీఎన్ పల్లి, యర్రగుంట్ల, వల్లూరు, కమళాపురం తదితర మండలాల్లో వేసిన మినుము పంటను వర్షాభావముతో దున్ని వేయడం జరిగిందన్నారు. కరువు మ్యానువలను పక్కన పెట్టి గ్రామాన్ని యూనిట్గా తీసుకొని రైతులకు వర్షాభావం మరియు అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగా సురేష్, చిన్నపరెడ్డి చంద్రారెడ్డి, వెంకట్ రాముడు, ఎస్.మస్తాన్, రాఘవ, శ్రీనివాసులు, చిన్న బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిపిపి ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి




యర్రగుంట్ల, నవంబర్ 04, ప్రభాతవార్త: రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్లో ఖాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేస్తూ సోమవారం ఎర్రగుంట్ల సిపిఐ కార్యాలయంలో ఆర్టిపిపి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 98లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఆర్టిపిపిలో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్(జెపిఏ)లు 300కుపైగా ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. 2011 నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడ ఇవ్వలేదన్నారు. కొంతమందిని కాంట్రాక్ట్ ఉద్యోగులుగా చేర్చుకొని చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్నారని ఇంకా అనేకమంది భూ నిర్వాసితులు ఎటువంటి ఉద్యోగం ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాల చుట్టూ కోర్టుల చుట్టూ అధికారుల చుట్టు తిరిగి జీవితం కాలమే వృధా అవుతున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టిపిపిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.గంగా సురేష్, పి.చంద్రశేఖర్, ఎర్రగుంట్ల మండల నాయకులు రమణ, నాగేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణన మీద శిక్షణ తరగతులు



యర్రగుంట్ల, నవంబర్ 04, ప్రభాతవార్త: సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన మీద శిక్షణా తరగతులు జరిగాయి. యర్రగుంట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సర్వేలో 18 నుండి 59ఏళ్ల వయస్సు వారి వివరాలు అనగా వారి విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు తదితరాలకు సంబంధించి 25రకాల ప్రశ్నలకు సమాచారము సేకరించాలని తెలిపారు. వారి ఉద్యోగ అనుభవము, ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమమునకు ఈఓపిఆర్డి రంతులయ్య మరియు ఏఓయస్ త్రిమూర్తి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటిటా నైపుణ్య గణన-యువత భవితకు భరోసా



ముద్దనూరు, నవంబర్ 04, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "ఇంటింగా నైపుణ్య గణన-యువత భవితకు భరోసా అనే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముకుంద రెడ్డి సోమవారం నాడు ప్రారంభించారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి దేశ భవితకు పునాదులు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమం అని తెలిపారు. మండలంలోని 12సచివాలయాలలోని 118మంది ఉద్యోగులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో ఏపీఎస్ఎస్డీసీ ట్రైనర్ రాజగోపాల్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు నాగేంద్ర బాబు, సాయిలత సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి వీరభద్రుడు, పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతిలు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చడం హర్షణీయం

వేంపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం ప్రారంభించడం హర్షణీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. బిల్లులు చెల్లించిన కారణంగా కాంట్రాక్టర్లు భిక్షాటన చేశారన్నారు. కడప జిల్లాలో వేంపల్లె నుండి రాయచోటి వరకు 50కిలోమీటర్ల రోడ్డును విస్తరణ పేరుతో ఉన్న రోడ్డును 3ఏళ్ల కిందట తవ్వి అలాగే వదిలిపెట్టారన్నారు. కడప నుండి రాజంపేట, రేణిగుంట మీదుగా అటవీ రహదారులు అనుమతి రానందున పనులు నిలిచిపోయాయని, వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

## ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలి

వేంపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త ః ఇసుక తవ్వకం ప్రైవేటు ఏజన్సీలకు ఇవ్వరాదని, ఇసుకపై అన్నిరకాల పన్నులు ఎత్తివేయాలని ఏఐటీయూసీ ఏపీ బిల్డింగ్, కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేశారు. వేంపల్లెలో సోమవారం వారు మాట్లాడుతూ నవంబరు 11న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరు కార్యాలయాల వద్ద ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ బోర్డును పున: ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న 42వేల క్లెయిమ్లను పరిష్కరించాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి బాలాజి, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, కిట్టయ్య, ఆంజనేయులు, టోపీ, సుబ్బయ్య, బాబు, శేఖర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.




## శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో

ముద్దనూరు, నవంబర్ 04, ప్రభాతవార్త: మండల పరిధిలోని నల్లబల్లె గ్రామంలో సోమవారం నాడు పున: ప్రారంభించిన శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయ ఆలయ కమిటి ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలను పక్కదారి పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

పులివెందుల రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త ః



టీడీపీ కూటమి ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలేసిందని, సీఎం చంద్రబాబునాయుడు నెలకు ఒక ఎపిసోడ్ తెస్తున్నారని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్రెడ్డి, జిల్లా కోశాదికారి రాఘవేంద్రారెడ్డిలు అన్నారు. పులివెందులలో సోమవారం వారు విలేకర్లతో మా ట్లాడారు. ఒక నెలలో శ్వేపత్రాలతో, మరో నెలలో ఋషికొండలో కట్టిన ప్రభు త్వ భవనాలు, మరో నెలలో విజయవాడలో కృష్ణా నది వరదలు, ఒక నెలలో తిరుపతి లడ్డూ కల్తీ వివాదం తెరపైకి తెస్తూ ప్రజలను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని వారు అన్నారు. అక్టోబరులో షర్మిల ఆస్తుల ఎపిసోడ్తో చంద్రబాబు, పచ్చమీడియా శునకానందంతో గడిపారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సొంతపార్టీ వారే మహిళల మీద అఘాయిత్యాలు చేస్తున్నా కేసులు లేవన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పరిపాలనతో ప్రజలలో కోపం కట్టలు తెంచుకుని రగిలిపోతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఏ విధంగా చెడ్డపేరు తేవాలి, ఎవరికి వాడుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలన్న ధ్యాసే చంద్రబాబుకు ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి అసత్యపు మాటలు నమ్మి ఏ ఓటుతో అయితే గెలిపించారో, భవిష్యత్తులో అదే ఓటుతో టీడీపీ కూటమి చిత్తుచిత్తుగా ఓడించి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మద్యం విక్రయించరాదు

వేంపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త ః అనుమతులు లేకుండా ఎవరూ మద్యం విక్రయించరాదని ఎస్సై రంగారావు అన్నారు. సోమవారం తాళ్లపల్లెలో అక్రమంగా, ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న పి.బాబావల్లి అనే అతనిని వేంపల్లె సీఐ సురేష్రెడ్డి పర్యవేక్షణలో అదుపులోకి తీసుకుని అతని నుండి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పసుపు రైతులకు శిక్షణ

దువ్వూరు, నవంబర్ 04, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కానగూడూరు, దువ్వూరులో జాబ్ బూస్టర్ ఇండియా (జేబీఐ) ఆధ్వర్యంలో నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో పసుపు రైతులకు ఆర్థిక స్థిరత్వం పెంచడం, లింగ సమానత్వం, శిశు కార్మికత నివారణ మరియు వాతారవరణ మార్పులపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. జేబీఐ ప్రోగ్రామ్ హెడ్ దేవసహాయం ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడంపై వివరించారు. అదే విధంగా పలు సూచనలు అందించారు. అదేవిధంగా హైదరాబాద్ నుండి ఎంపీ ఫౌండేషన్కు చెందిన శ్రీ సాయికుమార్ శిశు కార్మికత ప్రమాదాలు మరియు బాల్య విద్య యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు.

## ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి

దువ్వూరు, నవంబర్ 04, ప్రభాతవార్త:



ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి అని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీ అయిన ఉద్యోగులకు, కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వీరు పనిచేసిన కాలంలో చేసిన సేవలు ప్రజలకు ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం పనిచేస్తున్న చోట కూడ బాగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. బదిలీ అయిన ఏఓ నాగేంద్ర ప్రసాద్ బాబు, ఈఓపిఆర్డి శివప్రసాద్, సిబ్బంది కరీముల్లా, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ సంధబ్బంగా మెమొంటోలు అందజేశారు.

### బెల్టు షాపులపై మెరుపు దాడులు, 40 మద్యం సీసాలు లభ్యం

ముద్దనూరు, నవంబర్ 04, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం నాడు మండల పరిధిలోని గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించి 40మద్యం సీసాలు స్వాధీనపరుచుకున్నట్లు సీఐ దస్తగిరి తెలిపారు. ముద్దనూరు, మంగపట్నం, నల్లబల్లె, సోంపల్లె గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి టి.రాముడు, వై.మునిరెడ్డి, కె.వరప్రసాద్, బి.రామయ్య అనే నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సంధర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సచివాలయ కార్యదర్శులు సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రకటించారని తెలిపారని గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబంపై సుమారు రూ.2.45లక్షలు రుణం ఉందని ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాలలో కరవు పరిస్థితి మరోపక్క వర్షాలు పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ ఖరీఫ్ సీజన్లో సుమారు వేల ఎకరాలలో పంటలు నష్టపోయారని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రూ.20వేలు పెట్టుబడి సాయం అందించాలని కోరారు. పాడి పరిశ్రమ పేదలకు పశువులు కొనుగోలు, దానా మందు కొనుగోళ్లపై సబ్సిడీలు అందించాలన అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం, గోకులాలు ఏర్పాటు పశువుల మేత కోసం బంజరు భూములు కేటాయింపు వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ అమలు చేయాలని గ్రామ కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రెడ్డయ్య, రమణ, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త: వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం వీఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కె.ఉమామహేశ్వర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహసల్దారు కార్యాలయం ఎదుట వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కమలాపురం మండలంలోని తహసీల్దారు శివరాంరెడ్డికి సంఘం గౌరవాధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఈ సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరారు. స్పందించిన తహసీల్దారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. గత మే నెలలో జరిగిన ఎన్నికలలో తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీఆర్ఏల సమస్యలు పరిష్కారం అవుతాయని గత 8 ఏళ్లుగా జీతాలు పెరగడక అవస్థలు పడుతున్న వీఆర్ఏలకు నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పే స్కేలు జీతాలు చెల్లించాలని కోరారు.

## పాస్పోర్టు పోయినది

చంద్రమాకుల ప్రవీణ్, తండ్రి చంద్రమాకుల సత్య, ఇంటి నెం. 2-10A, చెర్వుముంద్రపల్లె, చింతపర్తి (పోస్ట్), వాల్మీకిపురం (మం) అన్నమయ్య జిల్లా ఏ.పి., చెర్వుముద్రపల్లె నుండి అనంతపురంకు బైకులో జిరాక్సుకు పోతుండగా నా పాస్పోర్టు నెం. T9378142 గల పాస్పోర్టు పోయినది. దొరికినచో ఈ క్రింది అడ్రస్కు గాని, ఫోన్ నెం. 9908693668కు తెలపగలరు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఐటియుసిచే ధర్నా**




ధర్నా చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**
వాలంటీర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మహేష్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు మాట్లాడుతూ వాలంటీర్ల హామీలపై ఈనెల 6న జరిగే మంత్రి వర్గ సమావేశంలో చర్చించాలన్నారు. నవంబర్ 9న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో 2.60లక్షల మంది గ్రామ వాలంటీర్లు ఉన్నారని వీరికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10వేలు గౌరవ వేతనంతో విధుల్లోకి తీసుకోవాలన్నారు. అదే విధంగా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పెండింగ్‌లోని వేతనాలపై చర్చించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాదవకుమార్, దళిత జిల్లా అధ్యక్షులు హరి, మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు సురేష్‌కుమార్, పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, వాలంటీర్ల నాయకులు ఫయాజ్, వెంకటశివ, చిరంజీవి, హరిత, లతిత, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టండి

**తహశీల్దార్ ఖాజాబి**



సమీక్షిస్తున్న తహశీల్దార్

**మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**
రెవెన్యూ సమస్యలపై విఆర్ఓలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహశీల్దార్ ఖాజాబి తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓ, ఆర్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత విఆర్ఓలదే అన్నారు. భూ సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేస్తే తక్షణం విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రజాస్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపైన దృష్టి మల్లించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అన్ని విధాల ముందంజలో ఉండాలన్నారు. గతంలో గ్రామసభల్లో ప్రజలు విన్నవించిన సమస్యలను కూడా తక్షణం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు శేఖర్, నారాయణ, గోయిందు శ్రీనివాసులురెడ్డి, ప్రదీప్, మాదవరెడ్డి పాల్గొన్నారు.

## నేడు రైతు బజార్ ప్రారంభం

**మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**
పట్టణంలోని వారపుసంత వద్ద ఉన్న రైతు బజార్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మంగళవారం ప్రారంభించనున్నట్లు మార్కెటింగ్‌శాఖ ఏడిఎం త్యాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. రైతు బజార్ పను:ప్రారంభానికి జిల్లా కలెక్టర్ శ్రీదర్‌చామకూరి, జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మార్కెటింగ్‌శాఖ అధికారులు, రైతులు పాల్గొంటారన్నారు.

## సీయం సహాయనిధి చెక్ అందజేత



**టి.సుండుపల్లి, నవంబర్04,ప్రభాత వార్త :**
మండలంలోని జి.రెడ్డివారిపల్లెకు చెందిన జాకీర్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.65,500ల చెక్‌ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని తెలిపారు. శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సహకారంతో సహాయనిధికి మంజూరు చేసుకోగా ప్రభుత్వం బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిందని తెలిపారు. ఈ సందర్భంగా జాకీర్ కుటుంభ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్థిక చేయుతనందించండి

**టి.సుండుపల్లి, నవంబర్04,ప్రభాత వార్త :**



మండలంలోని తిమ్మసముద్రం మాలపల్లెలో నివాసం ఉండే శశికళ, లోకేష్ చిన్న కుమారుడు మోహన్ కృష్ణ ఐదు రోజుల క్రితం వేడి పాలు శరీరం మీద పడి కాలి చర్మము ఊడిపోయిన సంగతి పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ఆ దంపతులు తమ కుమారుడి చికిత్సకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. మానవతా దృక్పదంతో ఎవరైనా తమ కుమారుడికి ఆర్థిక సహాయం అందించి తమ కుమారుడిని కాపాడాలని వారు వేడుకుంటున్నారు. సహాయం చేయదలచిన వారు 9492 380985 అనే నెంబర్ ను సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

## కార్తీక సోమవారం సందర్బంగా శివునికి అభిషేకం

**టి.సుండుపల్లి, నవంబర్04,ప్రభాత వార్త :**
కార్తీక సోమవారం కావడంతో మండలంలోని స్థానిక విరూపాక్ష చెన్నకేశవ లక్ష్మీనరశింహ, ఆయ్యప్ప స్వాముల వారి ఆలయంలో అయ్యప్ప మాలలు ధరించిన వారు శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి ధనుంజయ రెడ్డి స్వామి ఆద్వర్యంలో భక్తులు అయ్యప్ప మాల దారణ చేశారు. అర్చకులు హరి కృష్ణ స్వామి వచ్చిన భక్తులకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంమలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలపై అప్రమత్తమైన సిబ్బంది

**తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో 11 కేవీ విద్యుత్తు సమస్యలపై స్థానిక విద్యుత్తు శాఖ సిబ్బంది సకాలంలో స్పందించారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్దారెడ్డి గారిపల్లి, మదనపల్లి రహదారి, ములకల చెరువు రహదారి, పెద్దమండెం రహదారి, తంబళ్లపల్లె టౌన్‌లో లెవెన్ కేవీ విద్యుత్తు వైర్లకు చెట్ల కొమ్మలు అడ్డు తగలడంతో విద్యుత్తు సమస్య ఏర్పడింది. స్థానిక ఏఈ శేషు కుమార్ వెంటనే స్పందించి విద్యుత్తు 11 కేవీ విద్యుత్తు వైర్లకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, లైన్‌మెన్లు శంకర, అప్పిరెడ్డిలను ఆదేశించారు. హుటాహుటిన విద్యుత్తు సిబ్బంది చెట్ల కొమ్మలు తొలగించి సమస్య పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కలికిరి, నవంబరు 4, ప్రభాతవార్త:**



కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో సోమవారం అర్ధ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు కె.రెడ్డప్ప (42) దుర్మరణం చెందినట్లు కలికిరి పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలి.. వాల్మీకిపురం మండలం గండ్లబోయినపల్లి పంచాయతీ దిగువమేకల వారిపల్లెకు చెందిన కె.రెడ్డప్ప తన ద్విచక్ర వాహనంలో కలికిరి నుంచి కలకడ వైపునకు వెళ్తుండగా కలకడ వైపు నుంచి కలికిరికి వచ్చే కారు డ్రైవర్ అతి వేగంగా నడిపి ద్విచక్రవాహనదారుడైన రెడ్డప్పను ఢీకొన్నాడు. దీంతో రెడ్డప్పకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం కలికిరి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రెడ్డప్ప మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య మమత ఫిర్యాదు కలికిరి సీఐ రెడ్డశేఖర్‌రెడ్డి ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ యజమానికి మృతితో రెడ్డప్ప కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితురాలు మమత ప్రభుత్వ అధికారులను వేడుకుంటోంది.

## ఎమ్మెల్యే ఆదేశాలతో అభివృద్ధి పనులు వేగవంతం



**కలికిరి, నవంబరు 4, ప్రభాతవార్త:**
పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పేర్కొన్నారు. మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి ఇటీవల ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి రూ.15లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు మంజూరు చేశారు. దీంతో సోమవారం మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో సిమెంటు రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు ఎ.వెంకటరమణ, రఘు, పి.సుధాకర్, ఎ.శ్రీనివాసులు, ఎ.వెంకటరమణ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్య గణన పారదర్శకంగా నిర్వహించండి



**తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన సర్వే అధికార యంత్రాంగం పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నైపుణ్య గణన సర్వేపై అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో 15 నుంచి 59 సంవత్సరాల వయసు గల వారి నుంచి సమగ్ర డేటాను తీసుకోవాలన్నారు. తద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి దోహదపడతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సబ్బంది చేపట్టే నైపుణ్య గణన సర్వేలో ఆధార్ ఆధారిత ఓటీపీ మరియు బయోమెట్రిక్ ద్వారా యానిమేటర్ల వివరాలు సేకరించాలన్నారు. సర్వేలో ప్రజలు తమ విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుంటే సర్వే త్వరగా పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, మండల కోఆర్డినేటర్ చౌడయ్య, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, ట్రైనర్లు మల్లికార్జున, కిశోర్, అధికారులు పాల్గొన్నారు.

## పల్లె పండగ సీసీ రోడ్ల నిర్మాణాలు భేష్

**తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగలో భాగంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణాలు బాగున్నాయని పంచాయతీరాజ్ డీఈ మునిరాజకుమార్ ప్రశంసించారు. సోమవారం ఆయన మండలంలోని రెడ్డికోట, తంబళ్లపల్లె, సిద్దారెడ్డిగారిపల్లెలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మానాలను పరిశీలించి ఏఈ హరినాథ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషాద్రి, అలేఖ్యల పనితీరుపై సంతీప్తి వ్యక్తం చేశారు. పల్లెపండగలో మంజూరైన మిగతా సీసీ రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎక్కడ నాణ్యతా లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులపై ఆయన అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఆయన వెంట టీడీపీ తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చేపలకోసం వెళ్లిన వ్యక్తి మృతి

**నిమ్మనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయితీ దిగువమాచిరెడ్డిగారిపల్లెకు చెందిన చిన్నరాముడు అనే అతను చేపలు పట్టేందుకు స్థానికంగా ఉన్న పెద్దచెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. అతని మృతిపై భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు నిమ్మనపల్లె ఏఎస్ఐ జిలానిబాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

**నిమ్మనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**
మండలంలోని బండ్లపై హరిజనవాడకు సమీపంలో అదే గ్రామానికి చెందిన చెంగప్ప(60), రామలక్ష్మి(45) నాటుసారా తయారు చేసి గ్రామ సమీపంలో విక్రయిస్తుండగా సోమవారం ఎస్ఐ తిప్పేస్వామి తమ సిబ్బందితో కలసి వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం మదనపల్లె సబ్‌జైలుకు పంపినట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొన్నామన్నారు.

## రైతులకు పంటసాయం అందించాలి

**ములకలచెరువు, నవంబర్ 4 ప్రభాతవార్త :**
రైతులకు పంటసాయం రూ.20వేలు అందించాలని మండలంలోని గుడిపల్లి సమీపంలో సోస్త్రీయం భూములు పేదలకు పంచాలని సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నెదుట నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు వెంటనే రూ.20వేలు పంటసాయం అందించాలని డిమాండ్ చేశారు. సోస్త్రీయం భూములు 200ఎకరాలు భూమిలేని పేదలకు పంచాలన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని అక్రమంగా వినియోగించుకొంటున్న వారినుంచి భూములను రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయం

**రైల్వేకోడూరు,నవంబర్ 04,ప్రభాతవార్త:**



నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముక్కా కుటుంబం పనిచేస్తున్నదని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటరెడ్డి పల్లి పంచాయతీ గిరిజన కాలనీలో యానాదుల,గ్రామ చివరి ప్రాంతంలో ఉన్న పేదవారి సమస్యల పట్ల ఆయన ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా సమస్యలను పరిష్కారం చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. దళిత బడుగు బలహీనవర్గాలు ఎస్టీల సమస్యల పై ప్రతి సోమవారం ఒక గ్రామాన్నించుకొని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి నాగేశ్వర్రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్యులు ఎన్ వి ఎస్ గిరిజన కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంతగాని నివాసంలో రాష్ట్ర హోం మంత్రి

**రైల్వేకోడూరు,నవంబర్ 04,ప్రభాతవార్త:**



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నివాసానికి సోమవారం తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతికి వచ్చిన వంగలపూడి అనిత పంతగాని నరసింహ ప్రసాద్ నివాసం వద్దకు రాగా పంతగాని నరసింహ ప్రసాద్ ఆయన సతీమణి డాక్టర్ నీలిమ చిన్నారులు కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

## బాటిల్‌పై ఉన్న రేటును మాత్రమే చెల్లించండి

**రైల్వేకోడూరు,'నవంబర్ 04 ,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మద్యం షాపులను నూతనంగా ఏర్పాటు చేసిన విషయం విదితమే. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఛీప్ మాత్రమే 99 రూపాయలకు మాత్రమే దొరుకుతుందని,మిగితా మద్యం బాటిల్ పై ఉన్న ధరను మాత్రమే మద్యపాప్రియులు చెల్లించాలని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూధన్ తెలిపారు.సోమవారం స్థానిక మద్యం షాపుల దూరాన్ని ఆయన సంబంధిత స్థానిక సీఐ తులసి తో కలిసి పరిశీలించారు.పాఠశాలలో దేవాలయాలకు ప్రభుత్వ నిర్ణయించిన దూరాన్ని బట్టి షాపులను ఏర్పాటు చేసుకోవాలని షాపు యాజమానులకు సూచించారు. ముఖ్యంగా ఆర్ఎస్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న షాపును పూర్తిగా తొలగించాలని అందులో పాఠశాలలకు కాలేజీలకు దగ్గరగా ఉండడంతో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వ్యతిరేకమని అన్నారు.ఈ షాపును ఒంటెల సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా షాపు యజమానులకు సూచించినట్లు ఆయన పేరుకొన్నారు.


## నైపుణ్య గణన 2024 మండల స్థాయి శిక్షణా కార్యక్రమం



**చిన్నమండెం,నవంబర్ 04, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనను అన్నమయ్య జిల్లా నందు ప్రారంభించడంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో జిల్లాలోని సచివాలయ సిబ్బందికి, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బందికి, ఉపాధ్యాలయం సిబ్బందికి నైపుణ్య గణన-2024 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం మండలంలోని మండల పరిషత్ సభా భవనం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దివ్య మాట్లాడుతూ సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సర్వేలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి, బయోమెట్రిక్ ద్వారా యూనిమేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటిపిని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపి నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 10 నుంచి 25 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావడంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తి చేసే వీలు కలుగుతుందని తెలియజేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి శేఖర్‌నాయక్, టిఓటిఎస్ పిఎస్ రేఖ, శ్వేత, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ట్రైనర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలో 20వేలు జమ చేయాలి

**లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 04, ప్రభాతవార్త:**



ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేల రూపాయలు రైతుల ఖాతాలో ఇంకా జమచేయలేదని, వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లెలో సచివాలయాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు, విఆర్‌ఓలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌ల్లో భాగంగా పంట నష్టపోయిన రైతులకు సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో 20వేలు జమచేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రబీ సీజన్‌కు ఇంత వరకు ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం 11న జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించి 20న గ్రామ సచివాలయాల వద్ద నిరసనలు తెలుపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, షబీర్, మహబూబ్‌బాష, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు జారిపడి కార్మికుడు మతి

**పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః**



ఇంటి నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి కార్మికుడి మతిచెందిన సంఘటన పీలేరు పట్టణంలో చోటుచేసుకుంది. సోమవారం పట్టణంలోని సైనిక్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి మూడో అంతస్తునుంచి పి.ఇబ్రహీం(40) అనే కార్మికుడు జారి కిందపడ్డాడు. బాధితుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరీక్ష చేయగా అప్పటికే మతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈసందర్భంగా బహుజన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ బాధితుడికి భవన నిర్మాణ కార్మిక సంఘం గుర్తింపు కార్డు కూడాఉన్నందున ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## అన్నకాంటీన్ ప్రారంభం



**మైదుకూరు,నవంబర్ 04,ప్రభాతవార్త:**
పట్టణంలో అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు పేదల పక్షాన పేదల ఆకలీ తీర్చాలి అనే ఉద్దేశం తిరిగి అన్నాకాంటీన్లను ప్రారంభించారన్నారు. హరే రామ హరే కృష్ణ వారి ఆధ్వర్యంలో పేదలకు ప్రతి రోజు రూ. 5కే టిఫన్ భోజన సౌకర్యాలు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ లైన్‌లో నిలబడి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ధనపాల జగన్, బి.ఎన్ శ్రీనివాసులు, బి.ఎన్ నాగేశ్వరి, కటారి క్రిష్ణ, కోన సుబ్బారావు, రాధా క్రిష్ణ, సుబ్బరాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో ఛాంపియన్‌షిప్ విజేతలకు అభినందనలు



**మైదుకూరు, నవంబర్ 04,ప్రభాతవార్త:**
గోవాలో జరిగినటువంటి విఐఎఫ్ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విజేతలకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలవగా, వారిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఎమ్మెల్యే ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరువు ప్రాంతంగా ప్రకటించాలని బిజెపి డిమాండ్



**చక్రాయపేట,నవంబర్ 04 ,ప్రభాతవార్త:**
చక్రాయపేట మండల కరువు ప్రాంతంగా ప్రకటించాలని సోమవారం బిజెపం నాయకులు డిమాండ్ చేశారు. వేంపల్లి రాయచోటి మెయిన్ రోడ్డు పైన బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో 54 కరువు మండలాలు ప్రకటించగా ఈ జాబితాలో చక్రాయపేటను ప్రకటించలేదన్నారు. ఎటువంటి సాగునీటి వనరులు లేని దుర్భిక్ష ప్రాంతం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ మండల తాసిల్దార్‌కు, ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు దొంతు సుమన్, బీజెవైయం జిల్లా వైస్ ప్రెసిడెంట్ దశరథ రాయలు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ఉపాధ్యక్షులు బండి రెడ్డి రామచంద్రారెడ్డి మండల బిజెపి కార్యదర్శి మదిగ వేమారెడ్డి కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు కోవూరు మహేశ్వర్ రెడ్డి మండల బిజెపి ఎస్సీ మోర్చా కన్వీనర్ హరి ప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి బిజెపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ప్రజాఫిర్యాదులపై తక్షణం పరిష్కారం

**మున్సిపల్ మేనేజర్ మనోహర్**

**మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**



ప్రజా ఫిర్యాదులపై తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ మేనేజర్ మనోహర్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఉదయం 10.30గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు సమస్యలను విన్నవించుకొన్నారు. ప్రధానంగా పబ్లిక్‌హెల్త్, ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఏడు ఫిర్యాదులు వచ్చాయి, వీటి పరిష్కారానికి సంబంధిత గడువులోపల విచారణ జరిపి ఆయాశాఖల అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థలో వచ్చే అర్జీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

**రాష్ట్ర బోయ కో-కన్వీనర్ గోవిందు**



విలేకర్లతో మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

**మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :**
వాల్మీకులను ఎస్‌టిగా గుర్తించాలని రాష్ట్ర బోయసంఘం కోకన్వీనర్ గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా బోయలను ఎస్‌టిలుగా గుర్తించడంలో విఫలం చెందారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇంతవరకు ఎస్‌టిలుగా చేర్చిన పాపాన పోలేదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం బోయలను ఎస్‌టిలుగా చేర్చి గురుకుల పాఠశాలలనుకూడా ఏర్పాటు చేయాలన్నారు. బోయలకు కమ్యూనిటి భవనాలను కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం అన్నమయ్యజిల్లా వాల్మీకి బోయసంఘం నూతన కమిటీ ఎన్నుకొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా తలారి శ్రీనివాసులు, కె.చిన్నరెడ్డప్ప, అధ్యక్షులుగా బి.లక్ష్మన్న, కార్యదర్శిగా రాజగోపాల్, లక్ష్మీనారాయణ, రెడ్డిభాస్కర్ కమ్యూటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమము

**టి.సుండుపల్లి, నవంబర్04,ప్రభాత వార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో సచివాలయ సిబ్బందికి ఉపాది కార్యాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జనాభా సర్వేలో 15 నుండి 59 సంవత్సరాల వయస్సుగల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుందని దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందన్నారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సెస్ సర్వేలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా మండలంలోని యువతకు ఉద్యోగ అవకాశాలను మెరుగు పరచడానికి వీలవుతుందన్నారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూ పొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక్కో అభ్యర్థికి పది నిమిషాలు వరకు సమయం పడుతుందని ప్రజలు విద్యార్హత, సర్టిఫికేట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుంటే తొందరగా పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్లు లవకుమార్,శివకుమార్ అవగాహన కల్పించారు.

# గండికోట నిర్వాసితుల అన్యాక్రాంతమైన భూములను కాపాడాలి



ముద్దనూరు, నవంబర్ 04, ప్రభాతవార్త:
గండికోట ప్రాజెక్టుకు నిర్వాసితులైన చౌటేపల్లె గ్రామం ప్రజలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతమైనాయని వెంటనే ప్రభుత్వం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని నిర్వాసితులకు పట్టాల ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు తహసీల్దార్ వరద కిశోర్ రెడ్డికి చౌటపల్లి గ్రామం నిర్వాసితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ గండికోట ప్రాజెక్టుకు సర్వం కోల్పోయినటువంటి నిర్వాసితులకు ముద్దనూరు మండలం మంగపట్నం రెవెన్యూ పొలంలో కేటాయించినటువంటి భూములకు జిల్లా అధికారులు పట్టాలు ఇవ్వకుండ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ భూములు రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వారు డబ్బున్న వారు అనర్హులు, స్థానికేతరులు పెద్ద ఎత్తున వందలు ఎకరాలు ఆక్రమించుకోవడం సిగ్గుచేటన్నారు. 2010 సంవత్సరంలో చౌటపల్లి గ్రామం నిర్వాసితులకు కేటాయించిన భూములు 869ఎకరాలకు ప్రభుత్వం జంగల్ క్లియరెన్స్ కు 31,29,696 రూపాయలు ఖర్చు చేసిందన్నారు. ఆ భూములకు ఇప్పటికే అసైన్‌మెంట్‌లో ఆమోదం పొందిన పట్టాలు మంజూరు చేయాల్సింది ఉందన్నారు. నిర్వాసితులకు పట్టాలు ఇవ్వకుండా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చాలా నిర్లక్ష్యం వహించారు. కాబట్టి ఆ భూములను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకొని నిర్వాసితులందరికి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడ అధికారంలోకి వచ్చిన వెంటనే 12లక్షల రూపాయలు అమలు చేస్తామని ఎన్నికలలో వాగ్దాణం చేశారు. ఆ వాగ్ధాన మేరకు వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల నిర్వాసితులను కలుపుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి నిర్వాసితులైన రామలింగారెడ్డి, యోహాన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గురునాధ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి

లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 04, ప్రభాతవార్త:



డెంగూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి విష జ్వరాలు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బిల్డింగ్ హరిజనవాడ గ్రామంలో ఆయన పర్యటించి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతంలో నీరు నిల్వ ఉండకూడదని, నిల్వ నీటిలో లార్వా పురుగులు ద్వారా దోమలు ఎక్కువవుతాయని, వాటి వల్ల విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇంటి ఆవరణంలో మురికి నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నిల్వ ఉన్న మురికి నీటిలో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభా యూనిట్ ఆఫీసర్ వై.ప్రసాద్‌యాదవ్, దేవళంపల్లె డాక్టర్లు నజీయా, సుమలత, ఎంపిహెచ్ఈఓ దేవదానం, ఎఎన్ఎంలు విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో ముళ్ల పొదలు తొలగింపు



బద్వేలు,నవంబర్ 4 (ప్రభాతవార్త):
మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుగంగ కాలనీ, ఆనందనిలయం నిరాశ్రయుల వసతి గృహం ప్రాంగణంలో ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను సీఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణల ఆధ్వర్యంలో సోమవారం జేసీబీతో శుభ్రం చేయించారు. గత కొన్నేళ్లుగా అక్కడ అధికంగా ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఈ ప్రాంతం అసాంఘీక కార్యక్రమాలకు, మద్యపానానికి అడ్డాగా మారింది. దీంతో సీఐ, ఎస్ఐలు చొరవ తీసుకుని సంబంధిత ప్రాంతంలో జేసీబీతో ముళ్ల పొదలను తొలగించడం అక్కడి పరిసరప్రాంతమంతా సుందరంగా తయారైంది. దీంతో ఎన్నో ఏళ్లుగా అక్కడ ఏపుగా ఉన్న ముళ్ల పొదలు తొలగిపోవడంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూల పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఐ,ఎస్ఐలు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలాన్నరు.

## నైపుణ్య గణన మీద శిక్షణ

లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 04, ప్రభాతవార్త:



నైపుణ్య గణన నమోదు 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల వారిని తప్ప నమోదు చేయాలని ఎంపిడిఓ సభా భవనం నందు సోమవారం ఎంపిడిఓ రెడ్డెయ్య పేర్కొన్నారు. నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ 15నుంచి 59 సంవత్సరాలు వయసు కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి నైపుణ్య ఆఫ్ నందు నమోదు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ యాఫ్ నందు నమోదు అయిన ప్రతి ఒక్కరికి వారు కోరిన విధంగా ప్రభుత్వం తరపున ఉచిత శిక్షణ, ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి టి. ఉషారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కష్టాల్లో ఉంటే రాష్ట్రం అదో గతి అవుతుంది



కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:
రైతు సంక్షేమమే తమ ధ్యేయమని రైతు కష్టాల్లో ఉంటే రాష్ట్రం అదోగతి అవుతుందని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం కమలాపురం మండలం చదిపిరాళ్ల చెరువు నిండడంతో అధికారులతో కలిసి దిగువ కాలువకు నీరు వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన కరువు జాబితాలో మన జిల్లాను కూడా చేర్చాలని సీఎం దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూస్తానన్నారు. ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం వస్తూనే అధికారులతో చర్చించి కలెక్టర్ సహకారంతో జీఎన్ఎస్ఎస్ గాలేరు-నగరి సుజల స్రవంతి కాలువ నీరు డైవర్షన్ వాటర్‌తో ఈ రోజు నీరు 4 మండలాల చెరువుకు నీటిని నింపడం జరుగుతుందన్నారు. అనంతరం చదిపిరాళ్ల శివాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్సీ మల్లికార్జునరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు శివరామిరెడ్డి, టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, రఘురాంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ రాయల్, దివాకర్‌రెడ్డి, మస్తానయ్య, రాజారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచి నాగరత్నమ్మ, రామకృష్ణారెడ్డి, జంపాల నరసింహారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం

పుల్లంపేట,నవంబర్04,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని శ్రీ పర్వత వర్ధిని శాంతిలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి సోమవారం రోజున ఘనంగా భక్తులు స్వామి వాకిని దర్శించుకున్నారు. ఉదయాన్నే నాలుగు గంటల నుంచి భక్తులు బారులు తీరి శివాలయం చేరుకొని స్వామి వారిని ధర్శించుకోవడం విశేషం మహిళా భక్తులు శివాలయంలోని ధ్వజస్థభం చుట్టూ వందలాది ప్రమిదలు పెట్టి కార్తీక దీపాలను వెలిగించారు. అయ్యప్ప భక్తులు మొదటి సోమవారం పురష్కరించుకొని మాలలు వేసుకొని స్వామి వారి దర్శనంలో ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులను కల్పించడం జరిగింది. ఆలయ ప్రధాన పూజారి ఈశ్వర్ రావు, తదితర పూజారులను కలుపుకిని వచ్చిన భక్తులనందరికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కార్యనార్వాకుడు దేవరకొండ నరశింహులు ఆయన కుటుంభీకులు స్వామి వారికి ప్రసాదం నైవేద్యం పెట్టి భక్తులకు పంచి పెట్టారు.



## టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడును కలిసిన రామగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్, నవంబర్ 4 (ప్రభాతవార్త):



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా నియమితులైన బి.ఆర్.నాయుడు (బొల్లినేని రాజగోపాల్‌నాయుడు)ను సోమవారం బద్వేలు మండలం బోవిళ్లవారిపల్లె గ్రామానికి చెందిన అరబిందో స్పైసీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదు అరబిందో స్పైసీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ టీవి 5 ఛానల్ అధినేత బి.ఆర్.నాయుడు ఆధ్యాత్మికంగా భక్తి,బావాలు కలిగిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీటీడీలో సముచిత స్థానం కల్పిస్తూ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం చాలా సంతోషకరమన్నారు. కలియుగ వైకుంఠ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణకటాక్షలు వారి కుటుంబానికి ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తిరుమలలో భక్తులు ఎలాంటి అసౌకర్యాలు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని స్వామివారి దర్శనాన్ని సులభతరం చేయాలన్నారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు స్వంత నిధులతో శ్రీవారి సేవ చేయాలనే ఆలోచన వారికి రావడం దైవకృప అన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయబోయే చైర్మన్‌తో పాటు ఇతరులకు అభినందనలు తెలిపారు.

## బాల్య వివాహాలపై బాలికలకు అవగాహన



బద్వేలు అర్బన్, నవంబర్ 4 (ప్రభాతవార్త):
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి,,ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రతిరూప్‌ల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య స్కీమ్ వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బాలికలకు కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు చిన్ననాటి నుంచే కష్టపడి చదివి తమ లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అపుడే చదువుకున్న పాఠశాలకు ,గురువులకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కొంతమంది విద్యార్థినిలు బాల్య వివాహాలు చేసుకుని అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, కావున విద్యార్థినిలందరూ బాల్యవివాహాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలను నెరవేర్చుకునే విధంగా ముందుకు పోవాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే తమ దృష్టికి తేవాలన్నారు. అలాగే గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నెం. 1098, 100 నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు మీనా, మల్లేశ్వరి, సూపర్‌వైజర్లు సుబ్బలక్ష్మి,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సూరేపల్లెలో ఉచిత పశువైద్య శిబిరం

గోపవరం, నవంబర్ 4(ప్రభాతవార్త):
మండలంలోని సూరేపల్లి, వడ్డెపల్లె గ్రామాలలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బద్వేలు,రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, దివంగత మాజీ జడ్పీటీసీ రాచపూడి నాగభూషణం జయంతి సందర్భంగా ఆయన కుమారులు బద్వేలు మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ, ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల ప్రొఫెసర్ సాయి దిలీప్ గుప్తాలఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 18 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయగా, 65 దూడలకు నట్టల నివారణ మందులు తాపించారు. అలాగే 250 మేకలకు సాధారణ చికిత్సలు , ఎముకలపొడి లివర్ టానిక్‌లను అందజేశారు.అంతకుముందుకు మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ మాట్లాడుతూ సమాజంలో మనుషులతో పాటు పశువుల ఆరోగ్యం ముఖ్యమేనని, గ్రామీణాభివృద్దిలో వాటి పాత్ర ఎంతో ముఖ్యంగా వాటికి వైద్యం అందించడం మన బాధ్యత అన్నారు. ఈ శిబిరంలో బ్రాహ్మణపల్లె పశువైద్యాధికారి శిరీష, ఆర్.క్రిష్ణవేణి, నరసింహారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, లక్ష్మినరసయ్య,ఏహెచ్‌ఏ ప్రసన్న, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు. బద్వేలులో: ఈ కార్యక్రమంలో భాగంగా బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు 50వేలు విలువ చేసే ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి హాజరయ్యారు. రాచపూడి కుటుంబం ప్రజా సేవకార్యక్రమాల్లో ముందుంటుందని ప్రజలు కొనియాడారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వరి నోములు వ్రతం



పీలేరు, నవంబరు 04 ప్రభాతవార్తః
స్థానిక బ్రాహ్మణవీధిలో వెలసిన శివాలయంలో మెదటి కార్తీక సోమవారం పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున శివాలయానికి చేరుకుని కేదారేశ్వరి నోముల వ్రతాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు కుమారస్వామి భక్తులచే నోముల వ్రత చరిత్రను భక్తులు చదివి వినిపించి నోములు నోయించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## శివోహం అన్నప్రసాద సేవలో పాల్గొనడం ఆనందకరం




ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 04, ప్రభాతవార్త:
శివోహం సేవలో దాతలు భాగస్వామ్యం కావడం ఆనందకరమని శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం హైదరాబాద్ వాస్తవ్యులు దివంగత మన్నె చెన్నారెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య ఈశ్వరమ్మ, కుమారుడు వీర రాఘవ రెడ్డి, అల్లుడు సుబ్రమణ్యం రెడ్డి, కుమార్తె మనోజ్ఞ, శివోహం కమిటి సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 600మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవ సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం ముస్తాబైన శివలింగాలు

రాజంపేట, నవంబర్04, ప్రభాతవార్త :
కార్తీక మాసం పురష్కరించుకొని సోమవారం జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాలలో శివలింగాలను బాగా ముస్తాబు చేశారు. తెల్లవారు జామునుంచే శైవ క్షేత్రాలకు రడీ అయి తండోప తండాలుగా వెళ్లి శివాలయాల్లో శివలింగాలకు శివపూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి సోమవారం పట్టణాలు మొదలుకొని పల్లెల వరకు ఉన్న చిన్న చిన్న శివాలయ గుడుల దగ్గర నుంచి పెద్ద పెద్ద చరిత్ర కలిగిన శివాలయాల్లో గ్రామస్థులు చందాలు వేసుకున్న కొన్ని చోట్ల మ్రెక్కుబడులు ఉన్నవారు మరికొన్ని చోట్ల శివాలయాల వద్ద మూడు పూటలా అన్నప్రసాదాలు చేపట్టి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.


## స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమాలు



సిద్దవటం, నవంబరు 4, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీవో సభాభవనంలో సోమవారం గ్రామ సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీవో ఫనిరాజకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ పంచాయతీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలలోపు చదువుకున్న నిరుద్యోగులను గుర్తించాలన్నారు. వారికి జీవనోపాధి కోసం శిక్షణ ఇస్తారని సర్వేలో విద్యార్హత గుర్తించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి మెహతాజ్ యాస్మిన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివనామస్మరణలతో మారుమోగిన శైవ క్షేత్రాలు

సిద్దవటం, నవంబరు 4, ప్రభాతవార్త:



శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం. ఈ కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. నిత్యపూజ స్వామి కోన, కపర్తీశ్వరస్వామి కోన, జ్యోతి లింగాలు, సిద్దవటం సిద్దేశ్వర ఆలయం, భాకరాపేట శివాలయం, కనుమలోపల్లిలో వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులకు కార్తీక పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. నీలకంఠేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకుడు సోమా బాబు ఆధ్వర్యంలో మహాలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం అర్చనలు, పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## చిరస్మరనీయుడు కందుల శివానంద రెడ్డి

కడప,నవంబర్04,ప్రభాత వార్త :
చిరస్మరనీయుడు కందుల శివానంద రెడ్డి అని కెయస్ఆర్‌యం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వియస్ఎస్ మూర్తి అన్నారు. సోమవారం కందుల శివానంద రెడ్డి 4వ వర్ధంతి స్మారక దినం పురష్కరించుకొని వారి కుటుంభ సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం, విధ్యార్ధులు కళాశాలలో ఆయన 4వ వర్ధంతి సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందుల శివానంద రెడ్డి మానవాళికి అందించిన సేవలను, ప్రత్యేకించి కడప నగరానికి ఉచిత నీటి సరఫరా, ఉచిత బోజనం, విధ్యార్ధులకు ఉచిత స్కాలర్‌షిప్పులు, వంటి కార్యక్రమాలను గుర్తు చేశారు. ఆయన సమాజంలో ఆద్యాత్మికత సహాయం మరియు విధ్యా ప్రోత్సాహం కోసం చేసిన కృషిని ఎప్పటికీ మర్చిపోలేని కీర్తి అన్నారు. అనంతరం కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞత, విలువలు, ప్రజా సేవే ఆయన ఆస్తి అన్నారు. వారి దృడమైన నాయకత్వం మిగతావారికి దిక్సూచిగా అనుసరించడానికి ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేసి 250 మంది రక్తాన్ని బోగా పార్వతమ్మ, రిమ్స్ కు అందించారు. అలాగే 38 మంది విధ్యార్థులకు విద్యలో కొనసాగడానికి స్కాలర్‌షిప్పులు అందించడం జరిగింది. కందుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళ, శుక్రవారాల్లో 350 మందకి తగ్గకుండా అన్నదానం, స్వచ్ఛమైన మంచినీరు రేపటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమంలో కందుల రాజేశ్వరి,రాజమోహన్ రెడ్డి, టియస్ ప్రసాద్, రత్నమ్మ, నాగమణి, వివిధ విభాగాదిపతులు, డీన్‌లు, టీచింగ్, నాన్ టీచింగ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## హోంమంత్రి అనితను కలిసిన ఎమ్మెల్యే



హోంమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :
రాష్ట్ర హోంశాఖా మంత్రి వల్లపూడి అనితను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హోంశాఖామంత్రి రోడ్డు మార్గాన చిత్తూరు నుండి అనంతపురంకు వెలుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మదనపల్లె సమీపంలోని బైపాస్‌రోడ్డులో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతిభద్రతలకు సంబంధించి మంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలిపారు.

## మల్లయ్యకొండకు పోటెత్తిన భక్తజనసందోహం




తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి సోమవారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. నేడు కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, నోములు నోచుకున్నారు గౌరీమాత ఆలయంలో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భకక్తుల సౌకర్యార్థం కొండపై ఈవో మునరాజు, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టలు సౌకర్యాలు ఏర్పాటు చేయగా మదనపల్లి-1 డిపో నుంచి కొండపైకి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

## భక్తులతో పొలతల క్షేత్రం కిటకిట..



పెండ్లిమర్రి, నవంబరు 4, ప్రభాతవార్త:
మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన శ్రీ పొలతల మల్లేశ్వర స్వామి ఆలయం కార్తీక మొదటి సోమవారం సందర్భంగా భక్త జనంతో కిటకిటలాడింది. జిల్లా నుంచి ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి అక్క దేవతలను, బండెన్న ఆంజనేయస్వామి తదితర స్వాములకు పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో కృష్ణానాయక్, అన్ని ఏర్పాటు చేశారు. ట్రాఫిక్, ఇతర సమస్యలు కలగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల నాయకుడు రాజారెడ్డి పాల్గొన్నారు.



వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా
రామాపురం, కురబలకోట, పుల్లంపేట, రాయచోటి అర్బన్, రాయచోటి రూరల్, బి.కొత్తకోట, పి.టిఎం., వాయల్పాడు, కలకడ

కడప జిల్లా
మైలవరం, మైదుకూరు రూరల్, కలసపాడు, పోరుమామిళ్ల, జమ్మలమడుగు రూరల్‌న

మీ పూర్తి బయోడేటాతో
9వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086